Www.telanganasahithi.com

RNI:TELTEL/2015/64477

# తెలంగాణ సాహితి

TELANGANA SAHITHI TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROME : MAHABUBNAGAR

విలేకరులు కావలెను

తెలంగాణ సాహితి

తెలుగుదినపత్రిక

Contact : 8247569876

సంపుటి : 09 | సంచిక : 264 | శనివారం 20 - 07 - 2024 | ఎడిటర్ : | పేజీలు: 04 | వెల : 02/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijam

## మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్

- ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్
- ఆపరేటింగ్ సిస్టమ్ దెబ్బతినడంతో పలు కంపెనీల్లో సమస్యలు




న్యూయార్క్,జూలై19: మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్ కావటంతో.. ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్ పడింది. అమెరికా, ఆస్ట్రేలియాల్లో దేశాల్లో ఎక్కడి విమానాలు అక్కడే ఆగిపోగా.. ఇండియాలో మాత్రం కొన్ని ఎయిర్ పోర్టుల్లో టికెట్ల బుకింగ్ కాకపోవటం వంటి సమస్యలు తలెత్తాయి. కంప్యూటర్లలో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆపరేటింగ్ చేసే అన్ని కంపెనీల్లో ఇదే సమస్య తలెత్తింది. మైక్రోసాఫ్ట్ సేవలకు అంతరాయం కలిగింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ క్రౌడ్ స్ట్రైక్ సమస్య ఏర్పడింది. దీంతో మైక్రోసాఫ్ట్ కు సంబంధించిన పలు సేవలు నిలిచిపోయాయి. ఫలితంగా పలు సాఫ్ట్ వేర్ సంస్థలతోపాటు బ్యాంకులు, విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఇండియాలో కూడా సమస్య ఏర్పడింది. ఇండియా కు చెందిన పలు ఎయిర్ లైన్స్ ఇండిగో, ఆకాశ, స్పైస్ జెట్ విమానాలు ఉదయం 10.45 గంటల నుంచి నిలిచిపోయాయి. మైక్రోసాఫ్ట్ విండోస్ ఆధారంగా పనిచేసే ల్యాప్ టాప్ లు , మైక్రోసాఫ్ట్ 360 ఆధారంగా పనిచేసే సర్వీసులపై ఎక్కువగా ప్రభావం చూపింది. అంతేకాదు ఈ సర్వీసులను పొందుతున్న బ్యాంకులు, ఫైనాన్షియల్

మిగతాది 2 లో...

## బైడెన్ పట్ల డెమోక్రట్లలో అసమనం

- అభ్యర్థిత్వం మార్చాలన్న డిమాండ్
- తప్పుకుంటేనే మంచిదన్న ఒబామా
- కమలాహ్యారిస్ వైపు అందరి చూపు





వాషింగ్టన్, జూలై19: అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి.. ఓ వైపు దాడి తర్వాత మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో దూకుడుతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.. మరోవైపు ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ కూడా ప్రచారాన్ని నిర్వహిస్తున్నప్పటికీ.. డెమోక్రాట్లలో ఆయన ఆరోగ్య పరిస్థితి పార్టీలో టెన్షన్ పుట్టిస్తోంది.. ఇలా అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ అధికార డెమోక్రాటిక్ పార్టీలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు, డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జో బైడెన్ తీరు, వ్యవహార శైలి పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. ఆయనను మార్చాలనే డిమాండ్లు సొంత పార్టీలోనే

మిగతాది 2 లో...

## కెసిఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

- ఏడు లక్షల కోట్ల అప్పు నెత్తిన పెట్టిన ఘనుడు
- అరచాక పాలన సాగించిన కెసిఆర్: పొంగులేటి



కరీంనగర్,జూలై19: కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ పదేళ్ల పాలనపై ధ్వజమెత్తారు. టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్ గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు. ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలను కేసీఆర్ పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ తో పాటు ఇరిగేషన్, విద్యుత్ సంస్థల్లో కేసీఆర్ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ త్వరలోనే పేకమేడ లాగా కూలిపోతుందన్నారు. రైతుబంధు నిధులను రుణమాఫీ కోసం

మిగతాది 2 లో...

## హత్యకు గురైన రషీద్ కుటుంబానికి జగన్ పరామర్శ



❖ వినుకొండలో వైఎస్ జగన్ పర్యటన ❖ అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ❖ ఎపిలో పెరిగిన హత్యలు, దాడులు, అకృత్యాలు ❖ వెయ్యికిపైగా ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు ధ్వంసం ❖ ప్రత్యర్థులను వేధించేందుకే అధికార యంత్రాంగం ❖ ఎంపిలు, ఎమ్మెల్యేలకు కూడా రక్షణ కరవు ❖ 50 మందికిపైగా సివిల్స్ క్యాడర్ ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వలేదు ❖ ప్రధాని మోడీకి వైఎస్ జగన్ సంచలన లేఖ ❖ జగన్ లేఖపై రాజకీయ దుమారం

పల్నాడు,జూలై19: వినుకొండలో రెండు రోజుల కిందట దారుణ హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రషీద్ తల్లిదండ్రులు హత్యపై అనుమానాలు వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షల కారణంగా హత్యలు చేశారని చెబుతన్నారని.. కానీ రాజకీయ కక్షల కారణంగానే హత్య చేశారని రషీద్ తల్లి జగన్ దృష్టికి తీసుకెళ్లారు. హంతకుడు జిలానీ కాల్ రికార్డులు తీస్తే .. ఎవరెవరితో మాట్లాడారో స్పష్టత వస్తుందన్నారు. రషీద్ హత్య వెనుక కుట్ర ఉందని.. ప్రధాన నిందితుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో లేవన్నారు. నిందితుడు జిలానీకి టీడీపీతో సంబంధాలు ఉన్నాయని ఆయుధం సరఫరా చేసిన వ్యక్తి పేరు చెప్పినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిందితుడు జిలానీ వెనుక టీడీపీ వాళ్లు ఉన్నారన్నారు. తన కొడుకును చంపిన వాళ్లను రోడ్డుపైనే ఉరి తీయాలి అని రషీద్ తల్లిదండ్రులు జగన్ ను కోరారు. టీడీపీ నేతలతో జిలానీ ఉన్న ఫొటోలను జగన్‌కు రషీద్ కుటుంబ సభ్యులు చూపించారు. 'హత్య వెనుక ఎవరున్నా వదలం. మీ కుటుంబానికి అండగా ఉంటాం' అని జగన్ వారికి ధైర్యం చెప్పారు. సుధాకరన్నకు ఫోన్ చేస్తే అన్నీ చూసుకుంటారని హామీ ఇచ్చారు.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏపీలో దారుణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పోలీసులు వారికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. మోసపు మాటలతో అధికారంలోకి వచ్చారని.. ఇచ్చిన ఏ హామీని అమలు చేయడం లేదని రషీద్ కుటుంబసభ్యులతో జగన్ అన్నారు. ఉదయం పదొండు గంటల సమయంలో తాడేపల్లి నుంచి బయలుదేరిన వైసీపీ అధినేత సాయంత్రం ఐదు గంటల సమయంలో వినుకొండ చేరుకున్నారు. చాలా చోట్ల వైసీపీ నేతలు జన సమీకరణ చేసి.. రోడ్డు బలప్రదర్శన చేశారు. అదే సమయంలో వర్షం కూడా పడుతూండటంతో.. వాహన శ్రేణి నెమ్మదిగా సాగింది. మాజీ సీఎం హోదాలో ఉన్నందున జడ్ ప్లస్ సెక్యూరిటీని

మిగతాది 2 లో...



## వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

- గిట్టుబాటు ధరలు కూడా కల్పించని కెసిఆర్
- రైతులకు రుణామఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే
- రాష్ట్రంలో ఆయిల్ పామ్‌కు మంచి అవకాశాలు
- జిల్లా పర్యటనలో మంత్రులు తుమమల, పొన్నం, శ్రీధర్

పెద్దపల్లి,జూలై19: గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి

మిగతాది 2 లో...

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

- భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాల కోసం కార్యాచరణ
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



హైదరాబాద్,జూలై19): రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష

మిగతాది 2 లో...

## వైసిపి హయాంలో చేపట్టిన పనుల్లో డొల్ల

- మంజూరైన నిధులకు, పనులకు కానరాని పొంతన
- ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పై మాజీ సీఎం జగన్ హడావిడి
- ఇచ్చాపురం పర్యటనలో అధికారులతో మంత్రి రామ్మోహన్ సమీక్ష



శ్రీకాకుళం,జూలై19: వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన చాలా పనుల్లో డొల్లతనం సమీక్షల్లో బయటపడుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇరిగేషన్, రూరల్ వాటర్ స్కీమ్,

మిగతాది 2 లో...

## వినుకొండ హత్యపై జగన్ అబద్దాలు

- టిడిపికి ఆపాదించే చర్యలు సరికాదు
- సంక్షేమ శాఖ మంత్రి డోలా విమర్శలు



అమరావతి,జూలై19: గుంటూరు జిల్లా వినుకొండలో జరిగిన హత్యను వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి ఆపాదించడం సిగ్గుచేటని ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను రాజకీయం చేయడం ఆయనకే చెల్లుతుందని మంత్రి డోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారాలకు జగన్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అంటూ ఆయన ఎద్దేవా

మిగతాది 2 లో...

## వాయుగుండంగా బలపడిన అల్పపీడనం

- పూరీ సమీపంలో తీరం దాటే అవకాశం
- కోస్తాంధ్రలో పిడుగులతో వర్షాలు పడే ఛాన్స్



అమరావతి,జూలై19: బంగాళాఖాతంలో ఒడిశా, ఉత్తరాంధ్ర మీదుగా కొనసాగుతున్న అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. వాయవ్య దిశగా పయనించి.. పూరీ సమీపంలో శనివారం తెల్లవారు జామున తీరం దాటే అవకాశం ఉంది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడనుంది. దీని ప్రభావంతో శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు,

మిగతాది 2 లో...

Www.telanganasahithi.com
తెలంగాణ సాహితి
TELANGANA SAHITHI TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
PUBLISHED FROME : MAHABUBNAGAR
శనివారం 20-07-2024
తెలంగాణ సాహితి తెలంగాణ



# మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్

కంపెనీ?ల, మీడియా సంస్థల్లో పనులు నిలిచిపోయాయి. మైక్రో సాఫ్ట్ సర్వర్లు పనిచేయకపోవడం వల్లనే ఈ సమస్య తలెత్తి ప్రపంచవ్యాప్తంగా విండోస్ ల్యాప్ టాప్ లు పనిచేయడం లేదని టెక్నాలజీ నిపుణులు చెబుతున్నారు. దీనిపై సోషల్ మీడియాలో ఫిర్యాదు కూడా చేస్తున్నారే?. తమ ల్యాప్ టాప్ సైబర్ దాడులకు సైతం గురయ్యాయని యూజర్లు గగ్గోలు పెడుతున్నారు. క్లౌడ్-ఆధారిత సర్వీసులలోయూజర్లు సమస్యలను ఎదుర్కొంటు న్నారు. అవుట్టేజ్ డిటెక్షన్ ప్లాట్ఫారమ్ డౌన్ డిటెక్టర్ కు ప్రపంచవ్యాప్తంగా ఈ సర్వీసుల అంతరాయం కలిగింది. 74 శాతం మందియూజర్లు మైక్రోసాఫ్ట్ స్టోర్లోకి లాగిన్ అవ్వడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అయితే 36శాతం మంది యూజర్లు యాప్ లో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంతేకాదు మైక్రోసాఫ్ట్ విండోస్ ఓఎస్‌తో పనిచేసే ల్యాప్ టాప్ లు ప్రపంచవ్యాప్తంగా షట్ డౌన్ అవుతున్నాయి. యూజర్లు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్లోపాన్ని ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల తర్వాత చాలా మంది యూజర్లు ల్యాప్ టాప్‌లు రీస్టార్ట్ అవడం ప్రారంభించాయి.మొదట్లో మామూలు అప్డేట్ వల్ల ఇలా జరుగుతోందని అనుకున్నారంతా.. అయితే దాదాపు అన్ని విండోస్ ల్యాప్ టాప్ లలో ఈ పరిస్థితి ఒకదని తర్వాత ఒకటి కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. ల్యాప్ టాప్ లు రీస్టార్ట్ అవుతున్నాయి.. మళ్లీమళ్లీ అప్డేట్ అవడంతోపాటు బ్లూ స్క్రీన్ కనిపించింది.

# బైడెన్ పట్ల డెమాక్రట్లలో అసమనం

వెల్లువెత్తుతున్నాయి. బైడెన్‌కు ప్రత్యామ్నాయం కమలా హ్యారీస్ అన్న విషయం బాగా వినిపిస్తోంది. ఈ విషయాన్ని బైడెన్ వర్గాలు కూడా నిజమే అన్నట్లు తలూపుతున్నారు. దాదాపు చాలా మంది బైడెన్ కంటే కమలా హ్యారిస్ బెటర్ అంటూ పేర్కొంటుండటం సంచలనంగా మారింది..ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరపున జో బైడెన్ మరోసారి రేసులో పాల్గొనేందుకు ఆసక్తిగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఆయన మతిమరుపు సమస్యతో బాధపడుతున్నారు. పలుమార్లు సభల్లో వింతగా ప్రవర్తించారు. దీనికి తోడు ప్రత్యర్థి రిపబ్లికన్ నేత ట్రంప్..
ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. దీంతో బైడెన్ కు వ్యతిరేకంగా డెమోక్రాట్లలో అసహనం వ్యక్తం అవుతోంది. ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై జో బైడెన్ పునరాలోచించాలని భావిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు. బైడెన్ విజయావకాశాలు సన్నగిల్లినట్లు ఒబామా అంచనా వేస్తున్నారు. బైడెన్ తన అభ్యర్థిత్వాన్ని మరోసారి ఆలోచించాల్సి వస్తుందన్నారు. వాషింగ్టన్ పోస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒబామా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తమ పార్టీ నేతలకు కూడా చెప్పినట్లు ఒబామా పేర్కొన్నారు. ఒబామా దేశాధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. 2009 నుంచి 2017 వరకు జో బైడెన్ ఉపాధ్యక్షుడిగా చేశారు. ఈసారి రేసు నుంచి బైడెన్ తప్పుకోవాలని చాలా మంది డెమోక్రాట్లు అభిప్రాయ పడుతున్నారు. ఇక ఒబామా కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. ప్రస్తుతం బైడెన్ కోవిడ్‌తో బాధపడుతున్నారు. ఆయన తన ఇంట్లోనే ఉన్నారు. కానీ తన వయసు, ఫిట్‌నెస్ విషయంలో వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. వైట్‌హౌజ్‌కు రేసులోనే ఉన్నట్లు కూడా వెల్లడించారు. గతవారం రిపబ్లికన్ ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన డిబెట్‌లో బైడెన్ తడబడ్డారు. కొన్నిసార్లు అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలు డెమోక్రాట్లను కలవరానికి గురిచేస్తున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షునిగా సర్వీస్ చేసేందుకు ఆయన సమర్థత సరిపోదనే మాట వినిపిస్తోంది. అంతేకాకుండా ఇటీవల న్యూస్ ఏజెన్సీలు జరిపిన సర్వేలు కూడా బైడెన్‌కు ప్రత్యామ్నాయం కమలా హారీస్ అని చెబుతున్నాయి. ఈ సర్వేల్లో ట్రంప్-బైడెన్ ఇద్దరి కంటే 6 పాయింట్ల ముందంజలో కమలా హారీస్ ఉన్నారట. డెమోక్రాట్లలోని 10మందిలో ఆరుగు కమలా హ్యారిస్ కు మద్దతు తెలపగా.. ఇద్దరు సూటవ్వరని.. మరో ఇద్దరు తెలియదని చెప్పినట్లు ఓ సర్వే తెలిపింది.. మెజారిటీ డెమొక్రాట్‌లు కమలా హారిస్ వైపు నిలుస్తుండటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.. ఈ క్రమంలోనే అధ్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఓడించే సత్తా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు ఉందని పలువురు ఆమెకు మద్దతు తెలుపుతున్నారు.

# కెసిఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

వాడామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. రైతు భరోసా రైతులకు ఇచ్చి తీరుతామని చెప్పారు. ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ లాగా రుణమాఫీకి పదేళ్ల సమయం తీసుకోలేదని.. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని తెలిపారు. వాస్తవాలను బిఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల మాదిరి గొప్పలకు వెళ్లడం లేదని ఉద్ఘాటించారు.బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్‌తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు నమ్మొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను ఆందోళనకు గురిచేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డు ప్రమాణికమని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు పేరుతో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. ఒకదానితో ఒకటి లింక్ పెట్టబోమని అన్నారు. కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తాము రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించారు.కేసీఆర్ చేసింది పదేళ్లల్లో 25 వేల కోట్ల రుణమాఫీ మాత్రమేనని అన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదలైనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన 10 పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం



తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. రైతు రుణమాఫీ చేయడానికి నాయకత్వం వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో అనంతరం రెడ్డి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రైతుల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ ఒకసారి తరువాత లక్ష 50 వేలు, తరువాత 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్న అన్ని ఖర్చులూ పొగ లక్షల్లో ఆదాయం వస్తుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. 2 లక్షల 103 మెట్రిక్ టన్నుల ఆయిల్ మార్కెట్ జరుగుతుంటే బయటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల పైన ఆయిల్ ఫాం పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పెద్దపల్లి జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం పెట్టడానికి ఇక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరినీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్త బస్సులకు పెద్ద ఎత్తున డిమాండ్స్ వస్తున్నాయని, చాలా చోట్ల కొత్త బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోమూడు వేలకు పైగా నియామకాలకు ఆదేశాలు జారీ చేశామని, ఇప్పటికే వెయ్యికి పైగా బస్సులు కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులు కొనుగోలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్థిక పరిపుష్టి శక్తి రైతన్న దగ్గరే ఉందని, రైతన్నలకు ఆర్థిక శక్తిగా ఎదగాలని, డిసెంబర్ 3 న గెలిచామని, 7 న మంత్రిగా ప్రమాణం చేశానని, 9న ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు అందించామని మంత్రి పొన్నం వివరించారు. ఇప్పటి వరకు 62 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారని, 2100 కోట్లకు పైగా ఆర్టిసికి ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టిసి నష్టాలు లేకుండా నడుస్తుందని, పెద్దపల్లిలో ఆర్టిసి బస్సు డిపో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోదావరి ఖని బస్సు స్టాండ్ రూపురేఖలు మారుస్తామని, ఆర్టిసి ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చామని, 2013 నాటి పెండింగ్ బాండ్లు చెల్లించామన్నారు.దరైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. చెప్పిందే చేస్తాము చేసేదే చెబుతామనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేశామని తెలిపారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు బీఆర్ఎస్ నాయకుల మాటలు ఉన్నాయని విమర్శించారు. రైతు ఆదాయం పెరగడానికి ఆయిల్ ఫామ్ సాగు తోడ్పడుతుందని అన్నారు. రూ.170 కోట్ల వ్యయంతో పెద్దరాత్ పల్లిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 250 మందికి ప్రత్యేక్షంగా 500మందికి పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి టేలండ్ ప్రాంత రైతులకు నీరు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

# హత్యకు గురైన రషీద్ కుటుంబానికి పరామర్శ



ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారినప్పటి నుంచి హత్యలు, దాడులు, అకృత్యాలు పెరిగిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వైసీపీ అధ్యక్షుడు లేఖ రాశారు. ఇప్పుడీ లేఖపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పాలన కోసం వినియోగించాల్సిన అధికార యంత్రాగాన్ని ప్రత్యర్థులను వేధించడానికి వాడుతున్నారని అందులో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి యంత్రాంగాన్ని పూర్తిగా రాజకీయ వేధింపుల కోసం వాడుతున్నారని ఫిర్యాదు చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో నడి రోడ్డుపై ఓ యువకుడు హత్య ఉదంతాన్ని వివరించారు. ప్రజలతోపాటు అఖిల భారత సర్వీస్ ఉద్యోగులకు కూడా వేధింపులు తప్పడం లేదని ఇప్పటి వరకు దాదాపు 50 మందికిపైగా సివిల్స్ క్యాడర్ ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇవ్వలేదని తెలిపారు. ప్రధాని మోదీకి గురువారం రాత్రి లేఖ రాసిన జగన్ అందులో ఏం ఫిర్యాదు చేశారంటే....' ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 31 మంది హత్యకు గురయ్యారు. 300 మందిపైగా వ్యక్తులపై హత్యాయత్నాలు జరిగాయి. ప్రభుత్వ వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యాయత్నం చేశారు. వెయ్యికిపైగా ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేశారు. ముఖ్యంగా ఊళ్లలో టీడీపీ అరాచకాలు భరించలేక పాతికవేల కుటుంబాలు ఊరు విడిచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాయి. రోజూ జరిగే దౌర్జన్యాలు, దోపిడీలు, దాడులు సరేసరి' అని లేఖలో వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీని టార్గెట్ చేసుకొని మాత్రమే పాలన సాగుతోంది. ప్రజలకు మేలు జరిగే పాలన అందివ్వడం లేదని ఆరోపించారు జగన్. రాజకీయాల్లో వైసీపీ అనే పార్టీ ఉండకూడదనే లక్ష్యంతోనే దాడులు దుర్మార్గాలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రభుత్వ పెద్దల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అంతా ఏకమైన ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాక ముందు నుంచే రెడ్‌బుక్ పేరుతో అధికారులను, ప్రత్యర్థులను బెదిరించారని ఇప్పుడు దాన్నేఅమలు చేస్తున్నారని ఆరోపించారు జగన్. చాలా ప్రాంతాల్లో రెడ్‌బుక్ హోర్డింగ్స్ పెట్టి మరీ దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులు చేయాలని శ్రేణులకు సంకేతాలు ఇవ్వడం, అడ్డుకోవద్దని అధికారులకు సూచనలు రెండూ ఒకే సారి చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల తర్వాత జరిగిన ఘర్షణలపై కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దిగజారుతున్నాయని ఇక్కడ వాస్తవ స్థితిగతులు వివరించేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని ప్రధానమంత్రిని జగన్ కోరారు. ఏపీలో రాజ్యాగబద్ద సంస్థలు సక్రమంగా పని చేయడం లేదని ప్రజలకు రక్షమ లేకుండా పోయిందని భయానక వాతావరణం ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి నేటి వరకు వైసీపీ కార్యకర్తలతోపా ఓటు వేయని వారీపై, ఆస్తులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని
తెలిపారు. వైసీపీ తరపున పోటీ చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలకే రక్షణ లేకుండా పోయిందని వారిపై కూడా దాడులు జరుగుతున్నాయని వివరించారు. పుంగనూరులో మిథున్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి నివాసం వద్ద జరిగిన ఘటనలు ప్రధానమంత్రికి వివరించారు జగన్. ఇష్టానుసారంగా రెచ్చిపోతున్న టీడీపీ శ్రేణులను అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిశ్చేష్టులై ఉండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంపీలకే రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ప్రజలపై దాడులు చిన్నారులపై అఘాయిత్యాలు నిత్యకృత్య మైపోతున్నాయని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో ఉన్మాదులు రెచ్చిపోయి ప్రత్యర్థులపై పగ సాధిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఏపీని విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో ఉత్తమంగా తీర్చిదిద్దామని... శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కాపాడామన్నారు జగన్. ఇప్పుడు హత్యలు, మానభంగాలు, కక్షపూరిత దాడులు తప్ప ప్రజలకు జరుగుతున్న మేలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం కల్పించింది. ఇందులో భాగంగా బు÷-లలెట్ ప్రూఫ్ వాహనాన్ని కేటాయించారు. అయితే జగన్ ఆ వాహనంలో ప్రయాణించలేదు. ప్రైవేటు వాహనంలో వెళ్లారు. ఆ వాహనం ఎక్కడ పడితే అక్కడ ఆగిపోయిందని వైసీపీనేతలు ప్రచారం చేశారు. కానీ అది అబద్ధమని వాహన శ్రేణిలోనే బు÷-లలెట్ ప్రూఫ్ వాహనం ఉందని పోలీసులు ప్రకటన విడుదల చేశారు.

# వైసిపి హయాంలో చేపట్టిన పనుల్లో డొల్ల




పంచాయతీరాజ్, పథకాల్లో గతంలో మంజూరైన నిధులు పనులకు పొంతన లేదని చెప్పారు. ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి హడావిడి చేశారని అన్నారు. 400 గ్రామాలకు మంచి నీరు అందితుందని.. ఇంకా 700 గ్రామాలకు తాగునీరు ఇవ్వాలని తెలిపారు. జిల్లా దశ దిశను మార్చే నదుల అనుసంధానంపై ప్రత్యేక కార్యాచరణలో ముందుకు వెళ్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇచ్ఛాపురంలో శుక్రవారం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి తెలుగుదేశం కంచుకోట ఇచ్ఛాపురం నియోజకవర్గ పర్యటనకు వచ్చారు. సాదరంగా ఆహ్వానం పలికిన కార్యకర్తలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ స్వేచ్ఛ వతి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్న అనంతరం ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బెందాళం అశోక్‌తో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ, మండలంలోని ప్రధాన సమస్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం వచ్చే విధంగా మేము చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూడా కలిసి సమస్యలను పరిష్కరిస్తాం అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ దాసరిరాజు , మున్సిపల్ చైర్మన్ ముఖ్య అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఇదిలావుంటే మైక్రోసాఫ్ట్‌కు సంబంధించిన 365 యాప్స్ సేవల్లో శుక్రవారం సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో బ్యాంకులు, విమానయాన సంస్థలు, టెలికాం, మీడియా సహా అనేక రంగాలపై దాని ప్రభావం పడింది. ఆ క్రమంలో లండన్ స్టాక్ ఎక్స్చేంజ్‌లో సేవలు నిలిచిపోయాయి. ఈ సేవలు నిలిచిపోవడంతో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. మైక్రోసాఫ్ట్ సాంకేతిక సమస్య కారణంగా పౌరవిమాన యాన శాఖకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. కొద్దిసేపటి క్రితం విమానయాన శాఖ అధికారులతో మాట్లాడానని వివరించారు. విమానయాన రంగంపై ప్రభావం చూపకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

# వినుకొండ హత్యపై జగన్ అబద్దాలు

చేశారు. అయితే వినుకొండలో బుధవారం జరిగిన దారుణ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ రోజు రాత్రి వైసీపీ నేత రషీద్‌ను జిలానీ అనే వ్యక్తి నడిరోడ్డుపై కత్తితో దాడి చేసి చంపేశాడు. దీనిపై ఇప్పటికే టీడీపీ, వైకాపా నేతల మధ్య వార్ నడుస్తోంది. దీనికి తోడు ఈ ఘటనపై మాజీ సీఎం జగన్ స్పందించడం అగ్నికి ఆద్యం పోసినట్లయింది. ఆయన బెంగళూరు పర్యటనను సైతం మధ్యలో ఆపేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించేందకు వినుకొండకు వచ్చారు. అయితే ఘటనపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన తప్పుపట్టడంపై మంత్రి డోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ..' ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తన బుద్ధి మార్చుకోలేదు. సొంత బాబాయి వైఎస్ వివేకానందరెడ్డిని సైతం చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ పుస్తకం రాసి టీడీపీపై తప్పుడు ప్రచారాలు చేశారు. వినుకొండలో జరిగిన హత్యకు ముఖ్యకారకుడు జగనే. వైసీపీ హయాంలో హతుడు రషీద్, నిందితుడు జిలానీ మధ్య జరిగిన గొడవలపై అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ హత్య జరిగేదా?. ఆనాడు జగన్ చేసిన పాపానికి ఇవాళ ఓ వ్యక్తి తన నిండు ప్రాణాన్ని మూల్యంగా చెల్లించాల్సి వచ్చింది. జగన్ ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలి. లేదంటే ప్రజలే ఆయణ్ని శాశ్వతంగా రాజకీయాల నుంచి పంపించేస్తారు' అని అన్నారు.

# వాయుగుండంగా బలపడిన అల్పపీడనం



ఏలూరు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదాదవరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, కర్నూలు అనంతపురం, శ్రీ సత్యసాయి, వై.యస్.ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యల కోసం 3 ఎస్డీఆర్ఎఫ్, 2ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవహిస్తున్న వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

3
www.telanganasahithi.com
తెలంగాణ సాహితి
TELANGANA SAHITHI TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
శనివారం 20-07-2024
తెలంగాణ సాహితి తెలంగాణ
3

# జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు



**జోగులాంబగద్వాల జిల్లా తెలంగాణ సాహితి** ధరూర్ మండలంలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు 20,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నుంచి దిగువకు 27,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 318.516 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 315.850 అడుగులు ఉంది. జూరాల పూర్తి స్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీ లు కాగా ప్రస్తుతం 4.951 టీఎంసీలుగా నమోదైందని అధికారులు తెలిపారు.

# దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేసిన ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు



**జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ సాహితి ప్రతినిధి** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా వివిధ మండలాలకు చెందిన 25మంది దివ్యంగులకు చెందిన ఎలక్ట్రికల్ బాటరీ ట్రై సైకిళ్లను హైదరాబాద్ కు చెందిన అలింకో సంస్థ గుర్తుంపు పొందిన సదరం సర్టిఫికెట్ 80 శాతం వైఖల్యం కలిగిన ఉన్న దివ్యాంగులకు ఉచితంగా ఇస్తుంది వీటిని గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు స్వంతంగా ట్రాన్స్పోర్టు ఖర్చులు భరించి దివ్యంగులకు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ అధ్యక్షులు ఆరీఫ్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు

# జగ్గంపేట మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం.

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**జగ్గంపేట జూలై 19: తెలంగాణ సాహితి.** కాకినాడ జిల్లా జగ్గంపేట , స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్గంపేట మండలం ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు అత్తులూరి నాగబాబు అధ్యక్షతన జరిగినఈ సమావేశానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, రెవెన్యూశాఖ,పంచాయతీరాజ్, పశుసంవర్ధక శాఖ ఇరిగేషన్, వైద్యశాఖ, గృహ నిర్మాణ శాఖ, ఉపాధి హామీ, ఏపీ ట్రాన్స్ కో,ఏలేరు, వెలుగు, పుష్కర, సాంఘిక సంక్షేమ శాఖ, మత్స్యశాఖ, రహదారులు అన్ని శాఖలు అధికారులతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరణ తీసుకున్నారు. సమన్వయంతో పనిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. భవనాలు శాఖ తదితర శాఖల అధికారులు తో ఆ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేనెహ్రూ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నా ప్రతి ఒక్కరూ అలసత్వాన్ని వీడి నన్ను ఉపయోగించుకుని మండల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నేను 4 హామీలతో ఎన్నికల్లో గెలిచానని ఈ హామీలు నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వమ్మి బిందు మాధవి, ఎంపీడీవో, జగ్గంపేట ఎస్సై, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# మంరణించిన శ్రీనివాస్ కుటుంబానికి 5000 వేలు ఆర్థిక సహాయం.





**ఆర్ పురం 19 జులై తెలంగాణ సాహితి** ఇటీవల వి ఆర్ పురం మండలం లో వడ్డిగూడే గ్రామం కు చెందిన కోట్ల శ్రీనివాస్ తీవ్ర అనారోగ్యం కారణంగా మరణించటం జరిగింది. ఆయనే కుటుంబానికి జీవన ఆధారం అతనే అని ,ఇప్పుడు ఆకుటుంభానికి ఆధారం లేదని తెలుసుకుని వెంటనే స్పందించి జమల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జామల్ ఖాన్ మానవతా దృక్పథం తో ఆయన కుటుంబ సభ్యులకు స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా 5000 రూపాయల నగదు ను సహాయం గా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ డి సర్ఫా రాజ్ , ఎక్స్ జెడ్పీటీసీ ముత్యాల రామారావు , బొర్రా నరసింహ రావు , సిద్దు, శేఖర్, శంకర్, అది, కె వి, అంజి, పి. శంకర్, హరి, తదితరులు పాల్గొన్నారు

# సంబరాలు లో అన్నదాతలు

## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ ల చిత్ర పటలకు పాలాభిషేకం






**తెలంగాణ సాహితి /షాద్ నగర్ /జులై 19** రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలు అమలు చేస్తున్న రైతు బాంధవుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనీ నందిగామ మండలం మొదల్ల గూడ గ్రామ కాంగ్రెస్ నాయకులు రైతులు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం పట్ల గ్రామాల్లో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. రుణమాఫీ రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలో రాష్ట్ర చరిత్రలో చెరగని అధ్యాయం, రాజశేఖర్ రెడ్డిని మరిపిస్తూ, ఉన్నటువంటి 70 లక్షల రైతుల కుటుంబాల వెలుగులు నింపుతూ, సుమారుగా 33 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి రైతు బంధువుగా మారిన మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికీ తెలంగాణ రైతులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. చేసి చూపించింది కాంగ్రెస్ సర్కార్. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలంగాణ యావత్ రైతాంగానికి రుణపడి ఉంటారు. రుణమాఫీకి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ కార్యకర్తలు వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమం సీకుర్తి సుదర్శన్ ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నరసింహులు, జంగయ్య, శ్రీపతి రెడ్డి, రాజలింగం గౌడ్, యాదిరెడ్డి, ముస్తఫా, ఈశ్వరయ్య, శంకరయ్య, ఆంజనేయులు గౌడ్, నరేందర్ రెడ్డి, వెంకటేష్, రాజు, వెంకటేశ్వర,విజయ్, సిద్దేశ్వర్, శ్రీధర్, మహేందర్

# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

## మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్



**తెలంగాణ సాహితి /షాద్ నగర్ /జులై 19** పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులను దూరం చేయవచ్చని వ్యాధులను దూరం చేయవచ్చని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న అన్నారు.షాద్ నగర్ మున్సిపాలిటీలోని 24వ వార్డులో సందర్శించి పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పై స్థానికులకు అవగాహన కల్పించారు. నల్ల గుంతలలో, రోడ్లపై నిల్వ ఉన్న నీటిని పారబోయించారు.మలేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు.వ్యర్థపదార్థాలు ఎక్కడ పడితే అక్కడ కాలువల్లో వేయకుండా చెత్తబుట్టలలో వేయాలన్నారు. ఇంట్లో తడి పొడి చెత్తను ఆరుబయట ఖాళీ ప్రదేశాలలో పారవేయడం వలన దోమలు అధికంగా అవుతాయి. ప్రతి ఒక్కరూ ఇంట్లో చెత్తను చెత్త సేకరణ వాహనంలోనే వేయాలని కోరారు. రోడ్లకి ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్,మున్సిపల్ సిబ్బంది సాయిబాబా, రమేష్,జవాన్ మల్లేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# మండల నాయకుని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



**కావలి, తెలంగాణ సాహితి** కావలి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు ఆరోగ్యం సరిగా లేక చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి కావలి రూరల్ మండలం అల్లిగుంటపాలెంలోని వారి నివాసానికి విచ్చేసి ఆయనను పరామర్శించారు.. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటించాలని కోరారు. అలాగే కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయితీ చిన్న రాముడు పాలెం కు చెందిన తెలుగుదేశం నాయకులు కొండూరు రమేష్ అనుకోని ప్రమాదం కారణంగా తీవ్రంగా గాయపడి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అదే రోజు రాత్రి చినరాముడు పాలెంలోని రమేష్ నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించాడు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ముందుగా కావలి పట్టణంలోని 9వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మన్సూర్ తల్లి ని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉన్నత చదువులకు ఎన్ని కష్టాలో.!





**తెలంగాణ సాహితి /షాద్ నగర్ /జులై 19** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో విపరీతమైన రద్దీ పెరిగింది. ఏ బస్సు లో చూసినా ప్రయాణికులతో కిక్కిరిసి ఉంటోంది.ఈ నేపథ్యంలో బస్సుల కోసం ప్రయాణికులతో పాటు విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యారంగం అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామంటూ ప్రకటనలు చేయడమే తప్పా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో శ్రద్ధ వహించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. కేశంపేట మండలంలోని పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటున్నారు. లేమామిడి,కేశంపేట్,వేముల నర్వ,ఇప్పలపల్లి, పాపరెడ్డి గూడ గ్రామాల నుండి షాద్ నగర్ కు వెళ్లడానికి సమయానికి ఆర్టీసీ బస్సులు లేవని పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు అంటున్నారు.ఉదయం నుంచి బస్సుల కోసం ఎదురు చూడడం తీరా బస్సులు వస్తే రద్దీగా ఉండడంతో ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను గ్రామాల్లో ఆపడం లేదని దీనితో కొంతమంది విద్యార్థులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు.మేము సకాలంలో కళాశాలలకు చేరుకోలేకపోతున్నామని తెలియజేస్తున్నారు.మరి కొందరు విద్యార్థులు ప్రమాదమని తెలిసినా తప్పని స్థితిలో పుట్బాత్పై నిలబడి గ్రిల్స్ ను పట్టుకుని రాకపోకలు కొనసాగిస్తున్నారు.వేలాడతూ వెళ్లడం వల్ల పొరపాటున పట్టు తప్పితే ప్రమాదం బారినపడక తప్పదు.దీంతో ఉదయం 8 గంటల నుంచి విద్యార్థులు మెయిన్ రోడ్డుకు చేరుకుంటారు.ఆ సమయం లో ఉన్న బస్సులు కూడా కిక్కిరిసిన ప్రయాణికులతో వస్తుండడంతో బస్సులు ఆపకపోవడంతో ఆర్థికభారమైనా ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను నడపాలని విద్యార్థుల షాద్ నగర్ బస్సు డిపో వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నారు

# ఉపాధి హామీ కూలీల పెండింగు

## బిల్లులు వెంటనే చెల్లించండి బుద్ధుల జంగయ్య డిమాండ్

**తెలంగాణ సాహితి /షాద్ నగర్ /జులై 19** మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల పెండింగ్ కూలి డబ్బులు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఎన్డీఏప్రభుత్వాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఫరూక్నగర్ మండల పరిధిలో కాశిరెడ్డి కూడా గ్రామంలో పకృతి వనం గుంతలు తీసే పనిని బుద్ధుల జంగయ్య సందర్శించి మాట్లాడుతూ 6 .7 వారాలుగా ఉపాధి కూలీలు పనులు చేస్తున్న వారికి కూలి డబ్బులు మాత్రం రావడం లేదని ఎండకు వానకు పనులు చేస్తున్న సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరితో ఉన్నాయని ఆయన మండిపడ్డారు ఎన్నికల ముందు వారం వారం బిల్లులు కూలీలు అకౌంట్లో వేసిన ప్రభుత్వాలు ప్రస్తుతం ఎందుకు వేస్తలేవు సమాధానం చెప్పాలని ఆయన అడిగారు ఎన్నికలు అయిపోయాయి కదా ఓట్లు వేశారు కదా పేదలతో మాకేం సంబంధం అని వ్యవహారిస్తే ఉపాధి కూలీల తిరుగుబాటు తప్పదని అది ప్రభుత్వాలు గుర్తించుకోవాలని అన్నారు.పని ప్రదేశాల దగ్గర వైద్యుకిట్టు లేదు మంచినీళ్లు లేవు ప్రభుత్వం పనిముట్లు పంపిణీ చేయలేదు అయినా కూలీలు పనిచేస్తుంటే ప్రభుత్వాలు చులకనగా ఉందా అని ప్రశ్నించారు ఏడు వారాలుగా పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేసి కూలీల అకౌంట్లో జమ చేయాలని అన్నారు అలాగే వచ్చే వర్షాకాల సమావేశాలలో పార్లమెంటులో ఉపాధి హామీకి రెండు లక్షల అరవై ఒక్క వేల కోట్ల రూపాయలు కేటాయించాడానికి బిల్లు పెట్టి ఆమోదించాలని కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 ఇవ్వాలని రెండు వందల రోజులు పనులు కల్పించాలని ఉపాదిహమి చట్ట ప్రకారం కూలీలందరికీ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యాకాస మండల నాయకులు శంకర్ అంజయ్య కూలీలు సునీత రాములమ్మ జయమ్మ అంజయ్య తదితరులు పాల్గొన్నారు



Www.telanganasahithi.com
RNI:TELTEL/2015/64477
# తెలంగాణ సాహితి
TELANGANA SAHITHI TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
PUBLISHED FROME : MAHABUBNAGAR
శనివారం 20-07-2024
తెలంగాణ సాహితి తెలంగాణ



## పదోన్నతి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్



తెలంగాణ సాహితి /షాద్ నగర్ /జులై 19 రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా ఫరూఖ్ నగర్ మండలం కడియాలకుంట తండా గ్రామంలో గత ఆరు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి నేడు పదోన్నతి పొందిన అరుంధతి మరియు 13 సంవత్సరాలు గ్రామ ప్రాథమిక పాఠశాల కు సేవలందించిన సత్యం కు గ్రామ సేవాలాల్ యూత్ అసోసియేషన్ మరియు మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్.వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ తావుసింగ్ నాయక్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్ నూతనంగా వచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తమ గ్రామంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల సేవలు వెలకట్ట లేవని అని కొనియాడారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు మరియు పాఠశాలకు అభివృద్ధికి వారు చేసిన సేవలు చిరస్థాయిగా గ్రామ విద్యార్థుల ప్రజలలో ఉంటాయన్నారు. ప్రభుత్వ రంగంలో పనిచేసే వారికి బదిలీలు పదోన్నతులు సహజమని ఆయన అన్నారు. పదోన్నతి మరియు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థులు కలిసి పెద్ద ఎత్తున సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ గ్రామ సేవాలాల్ యువజన సంఘం నాయకులు రమేష్ రాజు వినోద్ నరేందర్ రమేష్ అంగన్వాడి సుజాత గ్రామపంచాయతీ కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మానసిక వికలాంగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ



తెలంగాణ సాహితి జూలై 19 రోటరీ క్లబ్ ఆఫ్ ఎమ్మిగనూరు ఆధ్వర్యంలో శుక్రవారం వైయస్సార్ సర్కిల్ లో గల భవిత మానసిక దివ్యాంగుల కేంద్రం లోని విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిధులుగా విశ్రాంత రహదారుల శాఖ అధికారి కె ఆర్ నరసింహారెడ్డి ,యోగ గురువులు ఆర్ ప్రభాకర్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ ఎమ్మిగనూరు అధ్యక్షులు కేఆర్ నటరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ రావు, కోశాధికారి బైలుప్పల షఫీయుల్లా, ఉపాధ్యక్షులు ఎం సి శివకుమార్, సహాయ కార్యదర్శి కురువ బీరప్ప మానసిక వికలాంగులకు విద్యార్థిని విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మానసిక విద్యార్థిని విద్యార్థులకు సహాయం చేయడం సాక్షాత్తు ఆ దేవ దేవునికి సేవ చేయడమేనని, వికలాంగులను గుర్తించి సేవలందించడంలో తృప్తి ఆనందం కలదని అన్నారు. మానసిక వికలాంగులైన విద్యార్థినీ విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని రోటరీ క్లబ్ ఎమ్మిగనూరు అధ్యక్షులు కేఆర్ నటరాజ్ రెడ్డి అన్నారు. మానసిక వికలాంగులైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆపిల్ డయాగ్నిక్ ల్యాబ్ ద్వారా ఉచితంగా ల్యాబ్ టెస్టులు నిర్వహిస్తామని ఆపిల్ డయాగ్నటిక్ అధినేత కురువ బీరప్ప తెలిపారు. ఈ మానసిక విద్యార్థిని విద్యార్థుల సహాయ సహకార కార్యక్రమంలో ఐఈఆర్టీలు ఎస్. బాబు,సుబ్రమణ్యం, ఆయా, రోటరీ క్లబ్ సభ్యులు బైలుప్పల షఫీయుల్లా మాచాని శివకుమార్, శ్రీనాథ్ రెడ్డి ఈ మహానందయ్య శెట్టి, మాచాని వెంకటేశ్వర్లు ,మాచాని శ్రీధర్, బూదూరు శివారెడ్డి, మాచాని సోమేశ్, కారుమంచి ఈరన్న గౌడ్, మాల రవిచంద్ర తదితర సభ్యులు పాల్గొన్నారు

## నియోజకవర్గ సమస్యలపై జిల్లా కలెక్టర్ ను కలిసిన

### టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి.




తెలంగాణ సాహితి,ఎమ్మిగనూరు జూలై 19 కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను కలెక్టర్ కార్యాలయం నందు మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం మంత్రాలయం నియోజకవర్గ సమస్యల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాష కు మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రాలయం నియోజవర్గంలో బలపడుతున్న అతిసార సమస్యల గురించి వివరించి ప్రజల ఆరోగ్య దృష్టా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి కోరారు.నియోజవర్గంలో ఉన్న రోడ్ల ప్రతి గ్రామం లో ఉన్న త్రాగు నీటి సమస్య గురించి మాట్లాడుతూ ప్రతి సమస్యకు త్వరలో పరిష్కారం చూపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రతి గ్రామం లో త్రాగు నీరు, రోడ్ల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని చెప్పడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా నవయువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి పాల్గొన్నారు

## వార్డు ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించిన



తెలంగాణ సాహితి ఎమ్మిగనూరు టౌన్, జూలై 19 ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక 20వ వార్డు,ఉప్పర కాలనీ నందు త్రాగునీరులో పురుగులు వస్తున్నాయన్న విషయమును తెలుసుకున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి ఆయా వార్డులను ఆకస్మికంగా పర్యటించారు. వార్డు నందు మహిళలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టి తీసుకునివచ్చారు. ముఖ్యంగా లోవోల్టేజ్ సమస్య, కరెంట్ పోల్ సమస్య,మురికి కాలువ శుభ్రం చేయడం లేదన్న విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు.తక్షణమే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల ని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జి.సి.నర్సింలు వార్డు నాయకులు ఉప్పర. వెంకటేశులు, ఉప్పర. శ్రీనివాసులు, శేఖర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సమావేశమునకు హాజరైన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే



తెలంగాణ సాహితి ఎమ్మిగనూరు టౌన్, జూలై 19 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫారుక్ , బిసి జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ ల ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం నందు జరుగుతున్న ఉమ్మడి కర్నూలు జిల్లా జిల్లా పరిషత్ సమావేశానికి జిల్లాలోని శాసన సభ్యులతో పాటు ఎమ్మిగనూరు శాసన సభ్యులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి హాజరై ఎమ్మిగనూరు నియోజకవర్గ అభవృద్ధి గురించి,అభవృద్ధికి కావాల్సిన నిధులను గురించి చర్చించారు.

## కనిగిరి-కంభం రోడ్డును అభివృద్ధి చేయండి



తెలంగాణ సాహితి హనుమంతునిపాడు జూలై 19: మండల కేంద్రంలోని కనిగిరి నుండి హనుమంతునిపాడు వేములపాడు మీదిగా కంభం పోవురోడ్డును అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రకటనలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రతి ఐదు మీటర్లకు ఒక గుంత ఉండే రోడ్డు కంభం రోడ్డు అని గత పది సంవత్సరాల కాలం నుండి ఈ రోడ్డును అభివృద్ధి చేసిన పాపాన పాలకులు పోలేదన్నారు కనిగిరి నుండి కంభం గిద్దలూరు మార్కాపురం కర్నూలు తాడిపత్రి తదితర ప్రాంతాలకు నిరంతరం వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయ ని కనిగిరి పరిధిలోని శంఖవరం నుండి నుండి గ్రానైట్ వాహనాలు అధిక మొత్తంలోడుతో పోతుంటాయని ఈ క్రమంలో రోడ్డు పూర్తిగా గుంతల మయం అయిందని కనీసం గుంతలను కాస్త మట్టి వేసి పూడ్చే కార్యక్రమం కూడా నోసుకోలేదని గతంలో ఎన్నికైనటువంటి శాసనసభ్యులు ఎవరు? ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన పాపాన పోలేదన్నారు ఓట్లు వేయించుకోవడం తప్ప ప్రజల సౌకర్యాలు ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తపరిచారు అనేక యాక్సిడెంట్లు అయి ప్రయాణికులు హాస్పిటల్ పాలైన పరిస్థితి ఉందని అనేకమంది కాళ్లు చేతులు విరగగా కొంతమంది ప్రాణాలు పోయిన పరిస్థితి కూడా ఉందన్నారు అయినప్పటికీ గెలిచినటువంటి గత ఎమ్మెల్యేలు ఇద్దరు పదేళ్ల కాలంలో ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదు అన్నారు రోడ్డు అభివృద్ధిలో భాగంగా అనేక సందర్భాలలో అధికారుల దృష్టికి మీడియా ద్వారా ప్రత్యక్షంగా సమస్యను తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యం చేశారని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గౌరవ శాసనసభ్యులు ఈ రోడ్డు అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని చిన్నపాటి వర్షానికి పెద్ద పెద్ద నీటి కుంటలుగా నడిరోడ్డుపై ఏర్పడ్డాయని ప్రయాణికులు మోటార్ బైకులు ప్రమాదాలకు గురవుతున్నాయని తక్షణము స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## సంక్రాంతి లోపు ఫిషింగ్ హార్బర్ ప్రారంభం

### మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాము

### కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి



కావలి,తెలంగాణ సాహితి సంక్రాంతి పండుగ లోపు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రారంభించి మత్స్యకారుల జీవితాల్లో ఆనందం నింపుతామని కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని కావలి ఎమ్మెల్యే తెలిపారు. శుక్రవారం కావలి ముసునూరు లోని నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయానికి పెద్ద ఎత్తున మత్స్యకారులు విచ్చేసి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి లోపు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం అవుతుందన్నారు. హార్బర్ ప్రారంభంతో పాటు మత్స్యకారులకు బోట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా ఇక్కడే ఇకపై ఉపాధి లభిస్తుందన్నారు. తమిళనాడు జాలర్లు మన ప్రాంతానికి వచ్చి, మన సంపదను దోచుకుపోతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారులను కలిసి సమస్యలు తెలుపుదామని, మన మత్స్య సంపద దోచుకెళ్లకుండా చూడాలని కోరుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఏడి శ్రీనివాసులు, కావలి రూరల్ సిఐ శ్రీనివాసరావు, కావలి రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మత్స్యకార కాపులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ మృతికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంతాపం



తెలంగాణ సాహితి జూలై 19: మండలంలోని దాసరపల్లి గ్రామ ఉపాధి కూలీ గతంలో మేటుగా పనిచేసినటువంటి వ్యవసాయ కార్మికురాలు కలుకూరి సరోజ మృతికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు సంతాపాన్ని వ్యక్తపరిచారు స్థానిక దాసరపల్లి గ్రామంలోని మృతురాలి ఇంటి దగ్గరికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సరోజ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుందన్నారు హార్ట్ ఆపరేషన్ జరిగిందని తెలిపారు ఇద్దరు ఆడపిల్లలు పేద కుటుంబంలో పేదరికంతో ఉన్నటువంటి సరోజ భర్త నారాయణ రోజువారి కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు వీరి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రమాద బీమా నిధి మంజూరు చేయాలని మృతురాలైన సరోజ బిడ్డలు ఇద్దరికీ ఉచిత విద్యను అందించాలని కోరారు ఉపాధి కూలీగా పని చేసిన నేటికీ చేతికి డబ్బులు రాలేదని ఉపాధి కూలీలందరూ ప్రభుత్వానికి పనిచేసే ఖాళీ చేతులతో కుటుంబాలు గడవని దుస్థితిలో ఉన్నారని ప్రభుత్వం మారినాక ఉపాధి పనులు ఆపేయడంతో పాటు పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ ఆరోగ్యం బిడ్డల చదువులు సమస్యలుగా మారినాయని ప్రభుత్వం స్పందించి వెంటనే ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కూలీలు అందర్నీ ఆదుకోవాలని ఉపాధి కూలీలందరికీ బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సుధాకర్ లక్ష్మీనారాయణ దమ్ము చెన్నకేశవులు రోశయ్య తోపాటు మృతురాలి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు

## వ్యక్తిగత పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్ష



తెలంగాణ సాహితి , దేవనకొండ జూలై 19 గ్రామీణ ప్రాంతాలలో నివాస గృహాల చుట్టూ పరిశుభ్రత పాటించినప్పుడే అందరు ఆరోగ్యంగా ఉంటారని దేవనకొండ తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి అన్నారు. శుక్రవారం మండలము లోని కొత్తపేట గ్రామంలో ఆరోగ్యం పరిశుభ్రత అంశము పై గ్రామ పంచాయతీ కార్యదర్శి నల్లబోతుల సునిత ఏర్పాటు చేసిన సమావేశం సర్పంచ్ షేకమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అన్న నానుడి కి గ్రామ ప్రజలు అందరి సహకరం ఉన్నప్పుడే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ వారివారి గృహాల చుట్టు పక్కల పరిశుభ్రతను పాటించాలన్నారు. అంతరం గ్రామ పురవీధుల్లో పర్యటించి ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా గ్రామంలో నెలకొన్న సమస్యలు అదనంగా ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం, మస్తాన్ తాత ముఖద్వారం దగ్గర పారుతున్న నీటిని డ్రైనేజీ ద్వారా గ్రామ బైటకు వెళ్ళేలా చూడాలని,కాలనీల్లో సిసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువలుఏర్పాటు,పెండింగ్ లో ఉన్న హంద్రినీవా కాలువ పనులు త్వరితగతిన చేపట్టాలని గ్రామస్థులు విన్నవించారు పై సమస్యలపై ఉన్నత అధికారులకు నివేదిక పంపుతమన్నారు అనంతరం మధ్యన భోజనాన్ని పరిశీలించి నాణ్యత పాటించాలన్నారు లేని ఎడల చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ఆనంద్ కుమార్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సలాం, సర్వేయర్ షఫీఉల్లా, గ్రామ పెద్దలు చాంద్ భాషా, మద్దిలేటి శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జిల్లా అధికారులను కలసిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, తెలంగాణ సాహితి జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులను శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం బాపట్ల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జే వెంకట మురళిని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడి ని ఎమ్మెల్యే కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా అభివృద్ధి, శాంతిభద్రతల విషయంపై పలు సూచనలు చేసినట్లు సమాచారం.జిల్లా అధికారులను కలిసిన సందర్భంలో ఎమ్మెల్యే వెంట స్థానిక పార్టీ నాయకులు ఉన్నారు.

Edited. Printed. Published & Owned By M.Manohargoud. Printed at Mythri Printing Press Beside DCC Bank Telangana Chowrastha. Mahabubnagar. Telangana, and Published at H.No.LIG14 indastriyal Quarters. Mettugada. Mahabubnagar. Telangana. Editor, M. MANOHARGOUD.RNI No. TELTEL/2015/64477.Cell; 9912461515,8247569876. Email; telangasahithi@gmail.com.